# "జగనన్న చేదోడు - నాయీ-బ్రాహ్మణులు" – సర్వే చేసిన లబ్దిదారుల జాబితాను సోషల్ ఆడిట్ లేదా గ్రామ/వార్డు సభల ద్వారా పునఃపరిశీలన చేసి సరిచేయుటకు మార్గదర్శకాలు

పేదప్రజలకు చేదోడుగా నిలబడి వారి అభివృద్ధికి కృషిచేస్తానన్న మాటకు కట్టుబడి, కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న, షాపులున్న నాయీ-బ్రాహ్మణులు వారి యొక్క వృత్తిని అభివృద్ధి చేసుకొనుటకు మరియు దైనందిన వృత్తిజీవితంలో అవసరమైన పెట్టుబడులకు కావలసిన నగదును అధికవడ్డీలకు బయటి వ్యక్తులు లేదా సంస్థలపై ఆధారపడకుండా ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు సంవత్సరానికి రూ.10,000/-ల చొప్పున 5 సంవత్సరాలపాటు ఆర్థిక సహాయం చేయుటకు "జగనన్న చేదోడు" పథకానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు నాందిపలికారు.

జగనన్న చేదోడు పథకంలో భాగంగా అర్హత కలిగి షాపులున్న నాయీ-బ్రాహ్మణులు నుండి దరఖాస్తులను ది.31.01.2020 నుండి ఆహ్వానించడమైనది.

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ/వార్డు వాలంటీర్లు జగనన్న చేదోడు పథకాన్ని అర్హులైన నాయీ-బ్రాహ్మణులందరికీ అవగాహన కల్పించి వారిని దరఖాస్తు చేసుకొనుటలో కీలకపాత్ర పోషించారు.

నాయీ-బ్రాహ్మణులనుండి వచ్చిన దరఖాస్తులను BC కార్పొరేషన్ వారి సూచనల ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జాబితాను సదరు శాఖకు సమర్పించడమైనది.

నాయీ-బ్రాహ్మణులనుండి వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తికానిచోట తక్షణమే అంటే మే 16వ తేదీలోపు గ్రామ/వార్డు వాలంటీర్లు దరఖాస్తులను మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి సదరు సమాచారాన్ని MPDOలు మరియు మునిసిపల్ కమీషనర్ల ద్వారా కార్యనిర్వాహక సంచాలకులు BC కార్పొరేషన్ వారికి పంపవలెను. దరఖాస్తులను పునఃపరిశీలన చేయుటకు ఈ క్రింది అర్హత నియమాలను జారీచేయడమైనది.

I. 21 సంవత్సరాలు నిండిన వారు
II. నెలవారీ ఆదాయం గ్రామాలలో రూ.10,000/- మరియు పట్టణాలలో రూ.12,000/- కలిగిన వారు
III. ప్రభుత్వం జారీచేసిన సమగ్ర కులధృవీకరణ పత్రం

IV. ప్రభుత్వం జారీచేసిన గుర్తింపు కార్డులను (అధార్ కార్డు, ఓటర్ కార్డు, లేదా ఇతరములు) కలిగినవారు.

V. బ్యాంకులో స్వంత ఖాతా కలిగినవారైయుండవలెను.

VI. నాయీబ్రాహ్మణ కులమునకు చెందిన వారందరు ఈ పథకమునకు అర్హులుగా భావించకూడదు. నాయీబ్రాహ్మణ కులమునకు చెంది, కేవలం బార్బర్ వృత్తి పైనే అనగా ప్రధానమైన వృత్తి పై ఆధారపడి బార్బర్ షాపు కలిగి ఈ వృత్తి పై వచ్చు ఆదాయం ద్వారా మాత్రమే జీవనోపాధి చేయుచున్న నాయీబ్రాహ్మణ కులముల వారు అర్హులుగా పరిగణించవలెను.

VII. సదరు షాపులలో పనిచేయు సిబ్బంది ఈ పథకము క్రింద లబ్ది పొందుటకు అనర్హులు.

## అనర్హతలు:

I. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వము నుండి ఉద్యోగ విరమణ పెన్షన్ పొందు వారు మరియు ఆదాయపు పన్ను చెల్లించు వారు అనర్హులు.

II. కేవలం ప్రభుత్వము నుండి "జగనన్న చేదోడు" పథకము ద్వారా మంజూరు చేయు ఆర్థిక సహాయము కొరకు మాత్రమే తాత్కాలికమైన షాపులు చూపించి, వారు వేరొక ప్రధాన వృత్తిలో కొనసాగుచున్న వ్యక్తులు అనర్హులు.

III. కుటుంబములో ఎవరికైన మాగాణి భూమి 3 ఎకరములు పై బడి మరియు మెట్ట భూమి 10 ఎకరములకు పై బడి మరియు మాగాణి, మెట్ట భూమి వెరసి 10 ఎకరములకు పై బడి ఉన్న వారు ఈ పథకమునకు అనర్హులు. దీనిని నిర్దారించుటకై స్థానికముగా విచారణ చేయుటతో పాటు మీ భూమి పోర్టల్ ద్వారా కూడా తెలుసుకొనగలరు.

IV. కుటుంబ సభ్యులలో ఏ ఒక్కరికైన 4 వీలర్ (నాలుగు చక్రములు) సొంత వాహనము ఉన్నట్లయితే (ఆటో,టాక్సీ మరియు ట్రాక్టర్ ఇందుకు మినహాయింపు) అనర్హులుగా పరిగణించవలెను.

V. పట్టణ ప్రాంతములోని కుటుంబ సభ్యులలో ఎవరికైన 1000 చదరపు అడుగులకు పైబడి సొంత నివాస గృహము ఉన్న వారు అనర్హులు.

VI. వాలంటీర్లు దరఖాస్తు చేసిన లబ్దిదారుని ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా వారితో మాట్లాడి కులధృవీకరణ, గుర్తింపు కార్డులను పరిశీలించవలెను సదరు పత్రాల నకలును నవశకం పోర్టల్ లో అప్లోడ్ చేయవలెను.

VII. AP-వాలంటీర్ యాప్ ద్వారా 2019-20 సంవత్సరంలోని లబ్దిదారులను మరియు క్రొత్తగా అర్హతపొందిన నాయీ-బ్రాహ్మణులను, షాపును మరియు సంబంధిత గ్రామ/వార్డు వాలంటీర్ ను కలిపి స్పష్టంగా ఫోటో తీసి దానిని యాప్ లో అప్లోడ్ చేయవలెను.

VIII. వాలంటీర్లు లబ్దిదారుని ఎంపికను ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీగా, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మార్గదర్శకాలను అనుసరించి చేయవలెను.

IX. పైన సూచించిన అర్హతలు అనర్హతల ప్రకారం గ్రామ/వార్డు వాలంటీర్లు పరిశీలన చేసి రూపొందించిన జాబితాను కార్యనిర్వాహక సంచాలకులు BC కార్పొరేషన్ వారికి పంపవలెను.

X. కార్యనిర్వాహక సంచాలకులు BC కార్పొరేషన్ వారు గ్రామ/వార్డు సచివాలయాల వారీగా అర్హతకలిగిన నాయీ-బ్రాహ్మణుల జాబితాను విభజించి సంబంధిత సమాచారంను నవశకం పోర్టల్ నందు మే 18 2020 నాటికి ఉంచుతారు.

XI. నవశకం పోర్టల్ లో పొందుపరచబడిన అర్హులైన నాయీ-బ్రాహ్మణుల జాబితాను సంక్షేమ & అభివృద్ధి కార్యదర్శి/ సంక్షేమ మరియు విద్యా సహాయకులు డౌన్-లోడ్ చేసి సదరు దరఖాస్తులను ప్రింట్ తీసి సోషల్ ఆడిట్ నిమిత్తం మే 18 నుండి మే 25 వరకు గ్రామ/వార్డు సచివాలయంలో ప్రదర్శించాలి. (అవకాశం ఉన్నచోట గ్రామ మరియు వార్డు సభలు ద్వారా పథకానికి అర్హులైన నాయీ-బ్రాహ్మణుల తుది జాబితాను రూపొందించాలి).

XII. 26.05.2020 నాటికి సామాజిక తనిఖీ ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి రూపొందించిన తుది జాబితాను సిద్ధంచేయాలి.

XIII. తుది జాబితాను మండలాలలో MPDO మరియు మునిసిపాలిటిలలో మునిసిపల్ కమీషనర్ కు 27.05.2020 లోపు సమర్పించవలెను.

XIV. MPDOలు మరియు మునిసిపల్ కమీషనర్లు జగనన్న చేదోడు పథకానికి అర్హతకలిగిన నాయీ-బ్రాహ్మణుల తుది జాబితాను మే 28 2020 నాటికి కార్యనిర్వాహక సంచాలకులు BC కార్పొరేషన్ కు పంపవలెను.